# స్మశాన వైరాగ్యం..!

-ఎ. సువర్ణ

రాత్రి పదిగంటలు దాటింది... రోడ్ల మీద జనసంచారం లేకపోయినా వాహనాలు మాత్రం నడుస్తున్నాయి.

రాజయ్య దోబీ అంగడికెళ్లి తెల్ల బట్టలు పట్టుకు రావడానికి గంట పైగా పట్టింది... రాత్రి షిఫ్టులలో పనిచేసే దోబీలు నిర్లక్ష్యంగా వుంటారు... అప్పటికప్పుడు మార్చురీకి మారు బట్టలు కావాలంటే దొరకడం కష్టమే... ఒక గంట ముందుగా చెప్పాలి... ఉతకడానికి ఎంతగా మిషన్లు వున్నప్పటికీ... వాషింగ్‌కు అరగంట, ఆరడానికి మరో అరగంట పడుతుంది (డ్రైయింగ్) రెండు మిషన్లలోనూ... ఆసుపత్రి వాళ్లే మార్చురీ బట్టలు వాష్ చెయ్యడానికని దాని పక్కనే దోబీ అంగడి పెట్టించారు. అయినా అక్కడ పనిచేసే చాకళ్లకు బాధ్యతనేదే లేదు. వాషింగ్‌కని వచ్చిన బట్టలను ఎప్పటికప్పుడు వాష్‌చేసి డ్రైచేసి సిద్ధంగా వుంచరు. వెళ్లి అడిగాకే మిషన్ వేస్తారు...! అందుకే ఇంతసేపు... అని విసుక్కుంటూ, సాయంత్రం పోస్టుమార్టం అయి వచ్చిన శవానికి బట్ట కప్పి ఐస్‌బాక్స్‌లో పెట్టడానికొచ్చాడు రాజయ్య.

ఆ సాయంత్రం మార్చురీకి వచ్చిన ప్రాణంలేని ఆ కట్టెను చూసిన రాజయ్య ప్రాణం విలవిల్లాడింది.. మనసు బాధగా రోదించింది. అన్నం తినబుద్ధి కాలేదు. అది పన్నెండు.. పదిహేను సంవత్సరాల బాలుడి బాడీ.. పదో క్లాసు చదువుతున్న కుర్రాడు. పరీక్షల్లో ఫెయిలయ్యాడని బావిలో దూకితే ఆస్పత్రికి తీసుకొచ్చిన రెండు గంటలకే అతని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

ఆ పిల్లాడి తల్లిదండ్రులు గుండెలు బాదుకుని ఏడ్చిన ఏడుపుకి అక్కడున్న డాక్టర్లు, నర్సులు అందరికీ కళ్లలో నీళ్లు తిరిగాయి. ఎవరెంత ఏడ్చినా ఏం ప్రయోజం.. పోయిన ప్రాణాలు తిరిగి రావు.

తనకెంతగా అలవాటయినా ఇలాంటి దృశ్యాలను చూస్తే మనసెంతగానో ద్రవిస్తుంది.. అనుకుంటూ బాలకుని శవాన్ని ఐస్‌బాక్సులో పడుకోబెట్టాడు.

రాజయ్య పాతిక సంవత్సరాలుగా ఈ వృత్తిలో వున్నాడు. అతనొక్కడే కాదు శవాలకు కాపలా కాసే పని చేసేవాడు. ఇంకో నలుగురైదుగురు వున్నారు. వాళ్లందరూ రాజయ్య కంటే చిన్నవాళ్లు. రాత్రి డ్యూటీలకు రావడానికి భయపడతారు. అందుకని నైట్ డ్యూటీ పడినపుడు.. రాజయ్యను బతిమలాడుకుంటారు.. అతని పగలు డ్యూటీ వాళ్లు చేసి, రాత్రి డ్యూటీ అతన్ని చెయ్యమని... పాపం... జాలి గుండె గల రాజయ్య అందుకు ఒప్పుకుంటాడు.. సో... అతనికి దాదాపు ఎప్పుడూ నైట్ డ్యూటీలే..!

ఫినాయిల్ బట్టల కంపుతో చల్లటి గదిలో శవాల మధ్య ఒక్కడే వుండి అతనికి శవాలతో స్నేహం అయిందనే చెప్పొచ్చు! అంతేకాదు చావంటే ప్రత్యేక అభిమానం కూడా!

చావంటే భయపడే తన చుట్టూ వున్న మనుషులను చూసి ఆశ్చర్యపోతాడు. సహజంగా వచ్చే మరణానికి ఎందుకంత బాధపడతారనుకుంటాడు.

చెట్లకు పూలు పూచినంత సహజం రాలిపోవడం కూడా!

కొంతమంది అతన్నడిగే ప్రశ్నలు అతనికి వింతగా అనిపించి నవ్వుకుంటాడు.

"ఇన్నాళ్ల నుంచీ చచ్చిపోయిన వాళ్ల మధ్యనే వున్నావుగా...! మరి వాళ్ల ఆత్మలనెప్పుడూ చూడలేదా?" "ఆత్మలు కనిపిస్తేగా చూడడానికి..." అని తిరిగి వాళ్లనే ప్రశ్నిస్తాడు.

"ఆత్మహత్యలు చేసుకున్న వాళ్ల బాడీలే ఎక్కువగా మార్చురీకి వస్తాయటగా.. వాళ్ల ఆత్మలు వాళ్ల శరీరాల చుట్టూ తిరుగుతాయంటారే...! అలాంటి ఆత్మలు నీకు కనపడలేదా రాజయ్యా... పోనీ దయ్యాలుగా మారి

## కాటుక దిద్దనీ!

ఆశ్చర్యం! / చిన్నపుడు
అమ్మ నా కళ్ళకు / కాటుక దిద్దిన దృశ్యం
నా కళ్ళలో నిలిచేవుంది!
అమ్మా మళ్ళీ కాటుక దిద్దవూ
ఆశగా నా కళ్ళు
ఎదురు చూపులు చూస్తున్నాయి
అమ్మా! నువ్వు / మమ్మీగా ఎందుకు
మారిపోయావు??

-జి. హరితశ్రీ సంతోషి

## వేమన నానీలు

మైకుమూగబోయింది
నాయకుల
వాగ్దానాల ధాటికి
తట్టుకోలేక

కిడ్నీలు ఖంగు
తింటున్నాయి
నేటివైద్యులు వెల
కట్టిఅమ్మేస్తారేమోనని

దోమల దండకాలు
విన్పిస్తున్నాయి
ఓహో... దారిలో
ధర్మాసుపత్రి కాబోలు

సాహితీప్రియులు
చర్చించుకుంటున్నారు
తెలుగుకు తెగులు
పట్టిందని

నల్లకోటుతోనే
న్యాయం, ధర్మం
నిజం....
నిజంగాదాక్కున్నాయి

'అమ్మా' పిలుపుకు
గుడ్‌బై చెప్పేస్తూ
'మమ్మీ' మాట
డామినేట్ చేసేసింది

ధర్మదేవతకళ్ళుతెరిస్తే
అన్యాయం
పారిపోతుందేమోనని
భయం

ఆంటీ,అంకుల్‌రాకతో
పిన్నీబాబాయ్‌లు
భయంతో
పారిపోయారు

త్రాగుబోతుకే
పిల్లనిస్తారు
అవునుమరి
ఇది కలికాలం

కేసులు పెరిగి
కోర్టులు నిండాయి
వాయిదాలపరంపరలో
మూల్గుతున్నాయి

గ్యాసుధరకు
మనిషిలో గ్యాస్టిక్
మంట పెరిగితే
కర్రపొయ్యి నవ్వింది

ఉల్లి ధర పెరిగింది
భూతల్లి తల్లిడిల్లింది
ప్రభుత్వానికి
సవాల్ చేస్తూ

నిజం నిప్పులాంటిదే
అబద్దం నీళ్ళు
చల్లనంత వరకే
ఇది నిజం

సిమ్మెంటు కన్నా
మూడు రెట్లు
ఇసుకుంటేనే
కాంట్రాక్టర్ కట్టడం

ఒకటి కొంటే
ఒకటి ఫ్రీ
భర్తను కొంటేనే
భార్య ఫ్రీ

మనిషి జీవితానికీ
జీవనానికీ
సాకారం
జీతం

యువత గుండెల్లో
బూతు ఫొటో
బూజుల మధ్య
దేవుడి ఫొటో

జీవితం రగిలే జ్వాలే
జీతం
వుంటేనే అది
విరబూసే వెన్నెల

కాంతికంటే
వేగంగా పరిగెత్తేది
ఒకప్పుడు మనసు
ఇప్పుడు డాలరు

నిజం నిద్రపోదు
పాత సామెత
డబ్బు మాత్ర చూపితే
మరి మేలుకోదు

—ఈవేమన

ఘల్లు ఘల్లుమని గజ్జెలు కట్టుకు నడిచి వెడుతున్న చప్పుడో.. వికటాట్టహాసం చేసిన నవ్వో వినిపించ లేదా.." అని అడిగిన వాళ్లకి తను వికటాట్టహాసం చేసి, తనే నవ్వి చనిపోయిన వాళ్లెలా నవ్వుతారండీ... మీరెంత అమాయకులండీ...?" అని వాళ్లకు సమాధానం చెప్తాడు.

ఒక్కోసారి అతనికే అనుమానం వస్తుంది. 'పదుగురాడుమాట పాటియై చెల్లు... ధరణిలో' అన్నట్లు చాలా రాత్రిళ్లు మార్చురీలో శవాలకు కాపలాగా కూర్చున్నపుడు వాళ్లందరూ అన్నట్లు గజ్జెల చప్పుడు కానీ, వికట్టాహాసం కానీ వినిపిస్తుందేమోనని చెవులు రిక్కపొడుచుకు వింటాడు.

ఉహూ... ఇన్ని సంవత్సరాల తన సర్వీసులో తనకలాంటి చప్పుళ్లేవీ వినపడలేదు.

మరి తోటి పనివాళ్లు తాము అప్పుడప్పుడు వినడమే కాక చూశామని కూడా అన్నారే... వాళ్లకలాంటి భయాలేవీ వుండకుండా వుండేందుకుని పగలు డ్యూటీలోనే ఫుల్‌గా మందుకొట్టి తూలుకుంటూ వచ్చి మార్చురీలో కూర్చుంటారు. ఎప్పుడైనా తను వచ్చి ఒకటికి నాలుగుసార్లు గట్టిగా పిలిస్తేనే కాని పలకరే... అలాంటి వాళ్లకా చప్పుళ్లు మాత్రం వినిపిస్తయ్యా...' అనుకుంటాడు.

రాజయ్య తండ్రి మందు పుచ్చుకోకుండా డ్యూటీలోకి దిగేవాడు కాడు.. మందెక్కువై ఓరోజు తండ్రి గుండె ఆగిపోగానే తను డ్యూటీకెక్కాడు. కానీ తను ఒక్కరోజు కూడా మద్యం ముట్టలేదు. ...

కానీ! రాజయ్య మందు జోలికెళ్లడంటేనూ, బీడీ సిగరెట్లు ముట్టడంటేనూ ఎవరూ నమ్మరు.

"ఎవరన్నారు తాగడని..? ఎవరికీ తెలీకుండా రహస్యంగా తాగుతాడు... లేదంటే ఆ పీనుగుల మధ్య ఎలా కూర్చోగలడు..?" అని జనం రకరకాలుగా రాజయ్యను గురించి అనుకుంటారు... నిజాలు నమ్మకపోవడమేగా మానవ నైజం! లోకులనే ఆ మాటలనసలు పట్టించుకోడు రాజయ్య.

రాత్రిళ్లు మార్చురీకి అంతగా శవాలు రావు... ఒక్కోరోజు అసలు రావు... వారంలో ఒక రోజో, రెండు రోజులో మహా వస్తే ఒకటి రెండు శవాలు మాత్రమే వస్తాయి.

శవాలతో వచ్చిన...బంధువులలో కొంతమంది ఏడ్చే ఏడుపు హృదయ విదారకంగా వుంటుంది. కొంత మంది గుండెలు బాదుకుంటూ, కిందపడి పొల్లికింతలు

పడుతూ నేలను కొడుతూ గుండెలు పగిలేటట్లుగా రోదిస్తారు. వీళ్లకు పూర్తి విరుద్ధంగా కొంతమంది కంట తడి లేకుండా ప్రశాంతంగా వుంటారు. 'వీళ్లకేం దుఃఖం లేదా' అని తనెన్నిసార్లు ఆశ్చర్యపోయాడు. తరువాతే తెలిసింది. ఆత్మీయులు పోయిన శోకం వీరి గుండెల్లో గూడుకట్టుకునుండి అంత తొందరగా బయటపడదని... ఆ దుఃఖం వాళ్లని కాలక్రమేణా మతిభ్రమణకు గురి చేసిందని తెలిసి తన మనసెంతగానో ఆవేదన చెందింది...

రాజయ్య చెప్పిన వివరాలన్నీ రాసి బాగున్నదీ లేనిదీ ఓసారి చదివి చూసుకున్నాడు అగ్నిదత్తు. 'సిరివెన్నెల' వారపత్రిక చీఫ్ రిపోర్టర్.

'సిరివెన్నెల' వారపత్రికకు ప్రతీ వారం 'నీడలోని నిజాలు' అన్న శీర్షికకు సమాజంలో ఓ ప్రత్యేకతను సంతరించుకున్న ఫీల్డులో పనిచేసే వ్యక్తులను కలుసుకుని ఇంటర్వ్యూ చేసి ఆర్టికల్స్‌గానూ, చిన్న కథలుగానూ వ్రాసి ఇస్తే సంపాదకులు వారం వారం ప్రచురిస్తారు. ఆ వారం, మార్చురీలో శవాలకు కాపలా వుండే రాజయ్యను ఇంటర్వ్యూ చెయ్యమని పంపారు.

సగం ఇంటర్వ్యూ అయాక రాజయ్య తతిమాదానికి రేపు రండని చెప్పడం దత్తుకి ఆశ్చర్యమనిపించింది.

చీకట్లు కమ్ముకున్న రోడ్ల మీది నుంచి సికింద్రాబాద్ ఎంజిఎం మార్చురీ వైపు దత్తు బైకు దూసుకు వెదుతున్నది.

"రండి పత్రిక బాబూ..." మార్చురీ బయటే నిలబడి అతని కోసమే ఎదురు చూస్తున్న రాజయ్య ఆహ్వానించాడు.

"ఇక్కడింత చీకటిగా ఉందేమిటి...?" వెలగని మెర్క్యురీ లైట్లని చూస్తూ అడిగాడు... "బాగా కాంతినిస్తయ్యిగా...!"

"ఎందుకు సారూ...?"

"ఎందుకేమిటి మనుషులు నడవడానికే...!"

"రాత్రుళ్లు మనుషులెవరూ ఇటు పక్కకు రారు బాబూ.. మార్చురీలోంచి శవాలు బయటకు నడిచి వెళ్లవు" రాజయ్య వ్యంగ్యంగా అన్న మాటలకు దత్తు నవ్వేశాడు.

"బాబూ తమరు అడగడం ఆరంభిస్తారా...?" దత్తుకో కుర్చీవేసి కూర్చోబెట్టి తను నేలమీద కూర్చున్నాడు.

"బాబూ తమరు కొంచెం తొందరగా అడగడం ఆపెయ్యాలి. ఇప్పుడో ఇంకాసేపట్లోనో పోస్టుమార్టం అయిన రెండు బాడీలు వస్తయ్యి. వాటిని ఐస్‌బాక్సులో పెట్టాలి..." అన్న అతని మాటలకు దత్తు భయపడి పోతున్నట్టుగా "అమ్మ బాబోయ్... శవాలే...!" అని "తొందరగానే పూర్తిచేస్తానండీ..!"

"బాబూ... నాదో చిన్న సందేహం.. అడగనా...?"

"ఓ... అడగండి..!"

"నేను చెప్పినదంతా అలాగే రాసుకుని పత్రికలలో ప్రచురిస్తారా...?"

"లేదండీ... మీరు మాట్లాడినదంతా ఈ టేపు రికార్డరులో రికార్డు చేసి... ఇంటికెళ్లి ఆన్‌చేసి, విని ముఖ్యమైన అంశాలను మాత్రం రాసుకుని పత్రికకు ఇస్తాము... వాళ్లు దాన్ని ప్రచురిస్తారు... సరే ప్రారంభించనా..." అని దత్తు అడిగిన దానికి సరేనన్నట్లుగా తలాడించాడు రాజయ్య.

"అయ్యా, చావు తరువాత మనషికి స్వర్గ నరకాలనే మరో జీవితం వుందని నమ్ముతారా...?"

"నేను నమ్మకపోవడానికేముంది బాబూ... గరుడ

## దళితుల చిత్రం

నువ్వు చిత్రించే చిత్రం
నాదే..
యీ అనాకారి అట్టడుగు వెధవదే...
నన్ను ముందుంచుకుని
నువ్వు గీయలేదని తెలుసు...
అయినా నీకు మొదటి బహుమతి.

కానీ...
నువ్వు నాలో సగాన్ని మాత్రమే
గీయగలిగావు.
యింకో సగం గీయడానికి
నువ్వు నాలో కలిసిపోవాలి.
మమ్మల్ని అర్థం చేసుకోవాలి.
మా హావభావాల్ని పూర్తిగా
మెదడు కెక్కించుకోవాలి.
మా బ్రతుకుల్ని అవపోసన పట్టాలి.
పరకాయ ప్రవేశం చేయాలి నువ్వు.
అప్పుడే నువ్వు మమ్మల్ని
పూర్తిగా నీ కాన్వాసుపయిన
చిత్రించగలవు... ఓ చిత్రకారుడా!

–సలిగంటి విజయ్‌కుమార్

పురాణంలో మనిషి బతికుండగానే చేసిన పాపాల ఫలితం నరకంలో అనుభవిస్తాడని స్పష్టంగా రాశారుగా...! మనిషి చనిపోయిన పదిరోజులు ఈ గరుడ పురుణాన్ని చదువుతారుగా... ఆ అలవాటు పట్టణాలలో పోయింది కానీ పల్లెలలో ఇంకా వుందండీ...!"

"పుట్టిన వారందరూ ఏదో ఒకరోజు చనిపోవడం ఖాయం... అది మనం కళ్లారా చూస్తున్నాం... చనిపోయిన వాళ్లు మళ్లీ పుడతారంటారు... కానీ ఎవరూ చనిపోయిన వాళ్లు మళ్లీ పుట్టడం చూడలేదు.. మరి మీరు పునర్జన్మలున్నాయని నమ్ముతారా...?"

"అదీ ఆ కృష్ణపరమాత్మ భగవద్గీతలో చెప్పనే చెప్పాడుగా...! నాకు పుస్తకాలే ప్రామాణికాలు బాబూ... చనిపోయిన వాళ్లు తిరిగి పుడతారని నేను నమ్ముతాను బాబూ...!"

"మరి చనిపోయిన... అదీ ముఖ్యంగా మనసులోని కోరికలు తీరకుండా చనిపోయిన వారి ఆత్మలు, ఆత్మహత్యలు చేసుకున్న వారి ఆత్మలు వాళ్ల శరీరాల చుట్టూ తిరుగుతాయని, దెయ్యాలుగా మారి బతికున్న వాళ్లని భయపెడతాయని అంటారే... అలాంటి ఆత్మలు మీకెప్పుడైనా కనిపించాయా.. దయ్యాలు, భూతాలు భయపెట్టినయ్యా...?"

"లేదు బాబూ. చనిపోయిన వారి శవాలు తప్ప నేను వారి ఆత్మలూ చూడలేదు. దయ్యాలై నన్ను భయపెట్టనూ లేదు...?"

"మీరు ఎక్కువగా ఎవరితోనూ మాట్లాడరని మీ సహోద్యోగులు అంటారని విన్నాను.. అది నిజమేనా..? అందుకు ప్రత్యేక కారణం ఏమైనా వుందా?"

"మీ వృత్తికి మీరెక్కువగా మాట్లాడాలి... వినాలి. అందుకు పూర్తి వ్యతిరేకం మా వృత్తి.. ఎక్కువ చూడాలి. వినాలి... నా వృత్తి తప్ప మరే ప్రత్యేక కారణమూ లేదు బాబూ..!"

"మీరు ఎక్కువగా పుస్తకాలు చదువుతారు కదూ...?"

"ఆ... అవును...!"

"ఎలాంటి పుస్తకాలు.. సామాజికపరమైనవా.. సాహిత్యపరమైనవా... పురాణ పుస్తకాలా.. వేదాంత గ్రంథాలా...?"

"సామాజికపరమైనవి చదివినా ఎక్కువగా వేదాంత గ్రంథాలు, ఆధ్యాత్మకమైనవి... జిడ్డు కృష్ణమూర్తి గారి ఆధ్యాత్మిక వేదాంత పుస్తకాలే ఎక్కువగా చదువుతాను..!"

"మీకు ఉద్యోగం మీద విరక్తి కలిగి మానేయాలని పించలేదా...?"

"లేదు...!"

"మీ కుటుంబంలోని వారు. భార్య పిల్లలు...?" అన్న దత్తు ప్రశ్నకు రాజయ్య వెంటనే ఏం చెప్పలేక పోయాడు.. అతని కళ్లలో ఏదో బాధ కనిపించింది దత్తుకు.

## బుక్కులు - మినీ కవితలు

గజ్జికుక్క
అని
హీనంగా చూడకు
సహనం
నశిస్తే
అదీ
విజృంభిస్తుంది!!

అగ్గిపుల్లలు
నయం...
ఐక్యతగా వున్నా
వీడిపోతున్నా
వ్యక్తిత్వం
వదులుకోవు!!

నీకన్నా
సబ్బుబిళ్ళ
నయం
నా శరీరం
కుళ్ళునయినా
తొలగిస్తుంది!!

చిత్రహింసలు
భరించి
ఆకారం సాధించిన
బల్ల చెక్క
బతుకుతుంది
పదుగురికై!!

నీ కన్నా
అరటి తొక్క
నయం...
తన నెత్తిపై
కాలువేస్తే
పడదోస్తుంది!

మేడమీంచి
నిర్లక్ష్యంగా
పడిన రొట్టెముక్క కోసం
ఒకర్నొకరు
కొట్టుకుంటూ
ఒళ్లంతా
రక్కుకుంటూ
కుక్కల్లా వాళ్ళు!

తలుపునకు
వేయగలవు
గొళ్ళెం...
కానీ
తలపునకు
వేయగలవా!!

దేశమాతకు
ఇవ్వగలవా
నీరాజనం!?
అయితే
కాగలవా
హారతి పళ్ళెం!!

కోరిక
గుర్రం
హృదయం
కళ్ళెం!!
జీవితం
ప్రయాణం!

-పురిజాల సుధాకర్

"ఆ... అన్నారు... అప్పుడామె... ఇప్పుడు తమ్ముడు...!"

"ఆమె అంటే మీ భార్యేనా...?"

"భార్యగా చేసుకోలేని దౌర్భాగ్యుడినై పోయాను...!"

"అంటే...?"

"చచ్చినవాళ్ల కళ్ళు చారడేసి" అని, బతికున్నంత వరకూ వాళ్ల విలువ తెలీదంటారే... అవి రెండూ పూర్తిగా నాకు అన్వయిస్తయ్యి బాబూ...!"

"అయితే ఆమె ఇప్పుడు లేరా...?"

"లేదు... చనిపోయి చాలా సంవత్సరాలు గడిచిపోయినయ్యి...!"

"ఎలా పోయారామె...?"

"ఆమెను అన్యాయంగా నేనే పొట్టన పెట్టు కున్నాను...!"

"మీరా...? ఎలా...?"

"ఆమె పేరు వైదేహి... చక్కని చుక్క బాబూ... ఆమె అందానికి ఆకర్షితుడినై పోయాను... ఆమె స్వయానా మా మేనమామ కూతురు... ఆమె పుట్టగానే మా అమ్మ తన కోడలుగా ముద్ర వేసింది... మాకు పెళ్లీడు వచ్చే ముందరే మా అమ్మ, నాన్న, మామయ్య కాలం చేశారు."

"వైదేహి నన్నే తన భర్తగా అనుకుని ప్రేమించింది... నాతో ఎన్నోసార్లు అన్నది.. శవాల మధ్య కూర్చుని చేసే ఆ కొలువు వద్దు... వదిలెయ్యి... ఏదైనా వ్యాపారం చేసుకుని పెళ్లి చేసుకు గంపెడు పిల్లల్ని కందామనేది... కానీ నాకా మాట చెవులకెక్కితేగా... ఉడుకు రక్తంగా... శవాలకు కాపలా కాయడం ఓ థ్రిల్‌గా అనిపించింది... నేనా ఉద్యోగంలో వున్నానని అత్తయ్య కూతురుకు పై సంబంధాలు చూడడం మొదలుపెట్టింది..." కాసేపు మౌనంగా వున్నాడు రాజయ్య... మళ్లీ చెప్పాడు.

"బాబూ... ఇప్పుడు మనం కూర్చున్నామే... సరిగ్గా ఇదే చోటుకు పదిహేను సంవత్సరాల ముందు వైదేహి వచ్చి నన్ను బతిమలాడుకుంది. వాళ్లమ్మ "పీనుగలకు కాపలా కాసేవాడికి తన కూతుర్నిచ్చి పెళ్లిచెయ్యనంటు న్న"దని.. కాళ్లా వేళ్లా పడి బతిమలాడినా నా మనసు మార్చుకోలేకపోయాను.. వేరే ఇంకొకరిని పెళ్లి చేసు కోలేక నా వైదేహి నన్ను శాశ్వతంగా వదిలేసి వెళ్లి పోయింది..." అన్న రాజయ్య జుట్టు పీక్కుని ఏడ్చాడు. తల రెండు చేతులతో బాదుకుని ఏడ్చాడు. శవాల మధ్య ధైర్యంగా కూర్చునే ఇతనిలో ఇంత స్పందనా? అనుకుని ఆశ్చర్యపోయిన దత్తు, 'ధైర్యం వేరు స్పందన వేరు... ధైర్యవంతులకే మనసు ఎక్కువగా స్పంది స్తుంది... అని తనే సమాధానం చెప్పుకున్నాడు.

"రాజయ్యగారూ ఎలా జరిగింది... ఏం జరి గింది..?" అడిగాడు.

"బాబూ... బాబూ... నేను మహా పాపాత్ముడను. ఈ చేతులెంతో పాపం చేసినయ్యి... వైదేహిని ఈ చేతులతోనే... ఇదే మార్చురీలోకి పోస్టుమార్టం అయి వచ్చినదాన్ని ఐస్‌బాక్స్‌లో తెల్లబట్ట కప్పి పడుకోపెట్టిన పాపపు చేతులు సార్..." రాజయ్య మొహాన్ని టవల్‌తో కప్పుకుని కుళ్లి కుళ్లి ఏడ్చాడు.

"అంటే...!" అతని దుఃఖం కాస్త ఉపశమించాక అడిగాడు దత్తు.

"వైదేహి ఆత్మహత్య చేసుకున్నది... వేరెవరినో పెళ్లి చేసుకోవడం ఇష్టంలేక గన్నేరు పప్పులు నూరుకు తాగి నన్ను, ఈ ప్రపంచాన్ని శాశ్వతంగా వదిలేసి వెళ్లి పోయింది..." అని కాసేపు మళ్లీ మౌనంగా వుండి పోయాడు.

"బాబూ తమరు నన్ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చెయ్యడానికొచ్చారంటే అదే ఈ వృత్తిలో వున్న ఓ ప్రత్యేకత... శవాలకు కాపలా కాయడం అంటే అందు కెంతో ధైర్యం, గుండెనిబ్బరం వుండాలి... అది లేని వాళ్లు ఈ వృత్తి చెయ్యలేరు."

"బాబూ శవాలకు కాపలా కాయడం భయంకర మైందా, ఉద్వేగభరితమైందా అని నాబోటి వాళ్లని ప్రశ్నించి తెలుసుకుని ఇంకాస్త ఉద్వేగ భరితంగా రాసి పత్రికలలో అచ్చేయించి మీరు పేరు సంపాదించు కుంటారు... కానీ బాబూ నిజమైన భయం, ఉద్వేగం శవాలకు కాపలా కాయడంలో లేదు.."

"... ... ..."

"...మానవ సంబంధాలలో వున్నది... అవి మహా శక్తిమంతమైనవి... వాటిని నిర్లక్ష్యం చేసిన నేను ఎంత భయంకరమైన ఉద్వేగాన్ని భరిస్తున్నానో అద మాటల కందనిది...!"

"చావు ఎంత మాత్రం భయం కలిగించదు... పుట్టుకను ఎంత సహజంగా సంతోషించి ఆహ్వానిస్తామో చావును అంత సంతోషంతోనే ఆహ్వానించాలి... అంతే బాబూ... మరి నాకు సెలవిప్పిస్తారా...? అవతల నా కోసం శరీరాలు ఎదురు చూస్తున్నాయి..." అని మార్చురీలోకి వెడుతున్న రాజయ్యనే కన్నార్పకుండా చూస్తున్నాడు దత్తు. ■